ఈవారం సరసం

- కె.కె. రఘునందన్



# పరాంగన

ఎంతో కాలానికి ఉమానాథం ఉత్తరం! మరల చదవాలనిపించింది.

"రాజమౌళీ! చాలాకాలమైంది మిమ్మల్ని చూసి. నా పెళ్ళికి ఎగవేసారు. ఈ నా ఆహ్వానాన్ని మన్నించయినా మా ఇంటిని పావనం చేస్తారని నా ఆకాంక్ష. మీ రాకకై నేను, నా అర్ధాంగి రతితేజ నిరీక్షిస్తాం".

నా బి.ఇడి. క్లాస్‌మేట్ ఉమానాథం. తుంటరి తనానికి మారుపేరు. పైగా శృంగార పురుషుడు.

ఉత్తరం వచ్చినది లగాయితు అతని చూడాలన్న కోరిక ఉధృతమైంది. దాని ప్రభావం- ఆ మర్నాడే సెలవు పెట్టె ప్రమాదం.

* * *

శృంగవరపుకోట చేరేసరికి ఆరయింది. వెలుగును మింగేయటానికి తిమింగలంలా కాచుకుని కూచుంది తిమిరం. ఉమానాథం గురించి వాకబు చేయటమే తడవుగా దొరికింది ఇల్లు.

తలుపు తట్టాను.

నా కళ్ళు మిరిమిట్లు గొలిపాయి.

మరీ సన్నగా కాకుండావున్న యవ్వన బిగి.

"ఎవరు?" ఆ గొంతు విపంచి మీటె నాక కురిసిన రాగమార్దవత్వంలా నా ఎదను పారవశ్యంలో ముంచింది.

నన్ను నేను పరిచయం చేసుకున్నాను.

"ఉమానాథం ఉన్నారా!" అడిగాను.

"ఓహూ! రాజమౌళిగారా! ముందు లోనికి రండి. నవ్వుతూ ఆహ్వానం పలికింది.

ఆ దరహాసం చిందినప్పుడల్లా-స్పాంజికాట్ మీద బరువైన వస్తువు పడితే లొత్త పడ్డట్టు-ఆమె బుగ్గలు సొట్ట పడ్తున్నై! ఆ లొత్తలో కెంపు వర్ణం భాసిస్తుంది.

సోఫాలో కూర్చున్నాను. నా కెదురుగుండా ఆమె.

"ఇంతకీ ఉమానాథం!" కంగారుగా ప్రశ్న.

"ఎందుకండీ ఆ కంగారు! ఉమానాథం...అదే మా శ్రీవారు...అర్జంటుగా క్యాంపు తగిలి అరుకు వ్యాలీ వెళ్ళారు. మీరొస్తారని తెలిసినా తప్పించుకోలేకపోయారు. ఈ విషయం బయటే చెప్తేస్తే మిమ్మల్ని తిరుగుముఖం పట్టమని ఇండైరెక్టుగా చెప్పేసినట్లు అవుతుందని...అదీగాక ఎబ్బెట్టుగా వుంటుందని లోపలికి వచ్చాక చెప్తాను."

"అయితే నే వెళతాను" లేచాను.


"అయ్యయ్యో! అదేమిటి! రేపు సాయంత్రంలోగా వచ్చేస్తారు. రేపు రెండవ శనివారం. ఎల్లుండి ఆదివారం. సరదాగా గడిపి సోమవారం వెళ్ళవచ్చులెండి. అమ్మో! ఇంతదాకా కాఫీ అయినా పొయ్యకుండా వాగుతున్నాను. గబుక్కున లేచి లోపలకు నడిచింది రతితేజ.

మిత్రుడు లేనందుకు తెగ చింతించాను.

అతను లేని సమయంలో నేనొక్కడినీ ఉండటం సబబుకాదు. కాఫీ త్రాగేసి వెళ్ళిపోవాలి.

నవ్వుతూ లోపల నుండి రెండు కప్పులలో వచ్చింది.

ఆమె నాకో కప్పు అందించే సమయంలో-చేయి ఒణికింది. కాఫీ నా ఒంటిపై పడింది. అంతే నా సఫారీ




సూట్ మటాష్. అకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటనకి విచారిస్తూ తన తెల్లని చీర చెంగుతో గబగబ నా ఎద భాగాలనీద, తొడలపైనా ఒత్తిడి.

ఆ సమయంలో రతితేజ పైట తొలగిపోయి జారిపోతోంది. అనుకోకపోయినా నా కళ్ళు ఆ దృశ్యం తిలకించక మానలేదు.

అద్భుత వక్షసంపద.

"సారీ! మీ డ్రెస్ అంతా పాడైంది. ఏమ్! మీరు ఇంకా మీ మిత్రుడి గురించేనా ఆలోచిస్తున్నది. ఆయన ఎలాగూ రారు. ప్రయాణంలో అలసివున్నారు కాబట్టి నా కాఫీ ఇద్దరం 'షేర్' చేసుకుందాం" అని కప్పు ఇచ్చింది.

అయితే ఆమె పైట ఇంకా అస్తవ్యస్తంగానే వుంది.

తామర తూడు కూడా ఇమడని యవ్వన గిరులామెవి.

ఉమానాథం అభిరుచికి తగిన శృంగార భామ.

"నేను చీర మార్చుకు వస్తాను" లేచింది.

"నా మూలంగా మీ చీర పాడయింది" బాధగా పలికింది గొంతు.

"అమ్మమ్మ...అలాగనకండి" 'అతిథి దేవోభవ' అన్నారు. 'మీ సేవే మా విధి' లోనికి హంసలా నడిచింది.

అప్పుడు నా మనసు రెండు విధాల పీకింది.

మిత్రుడులేని సమయంలో ఒక పర స్త్రీతో ఉండటం బాగోదేమో! మరోటి... వచ్చిన దగ్గరనుండి తన భర్త విషయం ప్రసంగించకుండా తన పరువాలని పట్టించుకోకుండా వయ్యారంగా, పరాయి మగాడున్నాడన్న విదియం, భీతి లేకుండా ఎంతో చనువు ప్రదర్శిస్తుంది.

ఏం తత్వ మబ్బా ఆమెది!

'సోషల్గా మూవ్' అవటం కొందరికి అలవాటు.

కాబట్టి నేను వెధవ ఊహలు మానాలి.

ఈసారి నీలం చీర కట్టుకుని నిండుగా రతీదేవికి ప్రతి నిధిలా సాక్షాత్కరించింది రతితేజ.

"మీ బట్టలు కూడా ఖరాబయి నాయి. స్నానంచేసి బట్టలు మార్చుకోండి" అని టవల్ అందిస్తూ చేతివేళ్ళు తాకించింది స్నానం చేసి వచ్చాను.

"వంట పనిలో వున్నాను. టీపాయ్ మీద వీక్లీలున్నాయి. చదువుకోండి..." లోపల నుండి కమ్మగా చెప్పింది.

టీపాయ్ మీదనున్న పుస్తకాలు నన్ను ఆకర్షించాయి. "హస్లర్" ఫారిన్ మేగజైన్. మెల్లగా తిరగేసాను. ప్రతి పుట లోను పడతి పరువాలను, భంగిమలను బయటపెట్టే ఫోటోలు...నగ్న సుందరుల విన్యాసాలు. ఎన్నిసార్లు చూసినా తనివి తీరటం లేదు. నరనరాల్లో తీయని స్పందన. ఒకప్పుడు ఉమానాథం గదిలో ఇటువంటి పుస్తకాలే దర్శనమిచ్చేవి. కానీ భార్యక్కూడా! పైగా ఆమె తనని చూడమని ఇవ్వటం...బహుశా పరీక్షించటానికి కావచ్చు!

"అమ్మయ్యో! వంటింటి గోల అయిపోయిందండీ! ఈ క్షణం నుండే అతిథిగా మీ సేవే ముఖ్యం..." అంది ఓసారి వచ్చి మరల అలమరవైపు తిరిగి వెళ్తూ...

'వి' షేప్ జాకెట్-హుక్స్-నడుస్తున్నప్పుడు-కొంకికి, కొంకి రాపిడవుతున్నాయి. పిరుదులు మరింత అందంగా కదలాడ్తున్నాయి.

ఉమానాథం అదృష్టవంతుడు. ఛీ! నేనూ వున్నాను. బ్రహ్మచారిగా ఉండిపోయాను. చేసుకుంటే ఇటువంటి జవనాశ్యంలాంటి 'స్త్రీ'ని చేసుకోవాలి.

"పుస్తకాలు చూసేసారా! ఇంకా బోలెడున్నాయి. మొహమాటం వద్దు" ఎదురుగుండా చతికిల పడింది.

స్తన మండలం మధ్య నుండి పీలికలా నిలిచిన పైట...పలుచని పొట్ట... చిన్నప్పుడు శ్రద్ధతో లోతుగా బొడ్డు కోసారనటానికి నిదర్శనంగా-దిగంతాల్లోకి దిగేసినట్లుగా- నరాల్ని జివ్వున శృతి చేస్తున్న నాభి.

మరల రతితేజ-"మీరు చక్కటి పాఠకుడో కాదో చిన్న పరీక్ష...నేను చిన్న సైజు రచయిత్రిని. ఈ మధ్య ఓ ప్రముఖ వారపత్రిక నిర్వహించిన శృంగార కథల పోటీ కోసం ఓ కథ వ్రాసాను. దాన్ని పంపాల్సి వుంది. చదివి మీ అభిప్రాయం చెప్పండి" అని వ్రాత ప్రతి ఇచ్చింది.

కథ పేరు "పరాంగన".

మొత్తం చదివాను.

ఓ ఆడది ఇంత పచ్చి శృంగారం గుప్పించి వ్రాయటానికి సిగ్గుపడలేదాని పించింది.

"మీ అభిప్రాయం వెంటనే చెప్పలేకపోతే తరువాత ఆలోచించి చెప్పండి. ప్రైజు వస్తుందన్న పెద్ద ఆశలేం లేవులెండి. భోజనానికి రండి..." అని లోనికి నడిచింది.

రతితేజ వడ్డించినప్పుడల్లా పైట తొలగిపోతూనే వుంది. అన్యమనస్కంగానే భోజనం ముగించాను.

రాగానే కాఫీ ఒలికిపోవటం...ఆమె వొత్తడం...తర్వాత సెక్స్ బుక్స్ చూడమనటం... శృంగార కథ చదివించి అభిప్రాయం అడగటం....అవన్నీ నా మనసు ఖరాబు కావటానికి కారణాలు.

భోజనం చేసి గదిలోకి వెళ్ళాను. అద్దం ముందు నిలబడి దువ్వుకున్నాను. అప్పుడే గోడకి వ్రేలాడుతున్న ఉమానాథం, రతితేజల పెళ్ళి ఫోటో కనిపించింది.

అంతే! ఎందుకో మిత్రుడి చూపులు తూపులై నన్ను హెచ్చరిస్తున్నట్టుగా అనిపించాయి.

ప్రియ మిత్రుడయిన ఉమానాథం భార్యని పవిత్రంగా భావించవలసిన నేను కల్మషం నిండిన వ్యక్తిత్వంతో వివేకం వీడి కుసంస్కారిలా మారుతున్నానా!

సరిగ్గా అప్పుడే బి.ఎ.లో చదివిన పద్యం జ్ఞాపకానికి వచ్చింది.

"పరకళత్రంబు కుచకుంభపాళి యందు, నఖము దివిచిన పాపాత్ము నఖమునకు, నెట్టిగా నగ్నిగాచిన ఇనుప సూదులు ఉగ్రదృష్టిని జొనుపుదత్యాగ్రహమున..."

ఒక్కసారి చలిపులి మీద పడ్డట్టయింది.

పరాయి స్త్రీని కామపరంగా చూస్తే కొరడాది నరకాలు ప్రాప్తిస్తాయట.

అంతే మరో కుహనా ఆలోచనలకు తావివ్వకూడదన్న నిశ్చయానికి వచ్చి బట్టలు సర్దుకున్నాను. ఈ రాత్రి ఇక్కడ 'బస' చేసినట్టయిన ఉమానాథానికి ద్రోహమే జరుగుతుంది.

"ఏమండీ రాజమౌళిగారూ! అదేమిటి బట్టలు సర్దేసుకుంటున్నారు. ఎక్కడికి ఉడాయిద్దామని" అంది కిళ్ళీ చుట్టి ఇస్తూ.

"అది కాదండీ! ఈ రాత్రి ఇక్కడ పడుకోవటం బాగోదు. ఏదైనా లాడ్జిలో గడిపి ఉదయం వస్తాను" చెప్పాను.

"అయ్యో రాత! ఈ ఊరి సంగతి మీకు తెలీదు. రెండే లాడ్జిలు. అవీ బ్రోతల్ హౌసులు. మీరేం చేయకపోయినా పోలీసులు పట్టుకుపోతారు. ఆపై మీ ఇష్టం..." అందామె.

ఆ మాటలకి కంపరం పుట్టింది.

"ఏమిటలా వుండిపోయారు. నా మాటపై నమ్మకం లేకపోతే వెళ్ళండి. మీరుగాని చిక్కుకు పోతే మీ ఉమానాథమే రావాలి మళ్ళీ...నన్ను తిట్టిపోస్తారాయన ఆదరించలేదని..." భయపెట్టిందామె.

"ఆ అలా అని కాదు...ఇక్కడా..." అని ఆగాను.

"ఆ ఏమైంది ఇక్కడ...ఇదేమైనా పందుల పాకా! లేక మునిసిపల్ చెత్త కుండీనా! హాయిగా 'కర్లాన్ బెడ్'మీద పడుకోక" అందామె నిషాగా...

ఆమె వాడిగా చూసింది. వేడెక్కిన